# అడల్ట్స్ ఓన్లీ కథ



# పిలిచే వారుంటే..

''సిద్ధూ..ప్లీజ్..ఇంకొద్దు..ఆపేయ్‌రా..నీకు దండం పెడతాను...ప్లీజ్..స్టాప్ ఇట్ ఐసే..''

''నో..నో..అదేం కుదరదు. నన్నంత మాట అన్నాక కూడా ఊరుకుంటే ఎలా? నేనేంటో నీకు తెలియద్దూ''

''ఇంకెప్పుడూ అనను..ప్లీజ్. ఆపేయ్‌రా''

తన పొట్టమీద వీరావేశంతో చక్కిలిగింతలు పెడుతున్న సిద్ధార్థ చేతుల దాడిని తప్పించుకోవడానికి రెండు చేతులనూ అడ్డంపెట్టుకుంటూ అంది వినయ.

నవ్వి, నవ్వి కళ్లల్లో నీళ్లొచ్చాయి. ఎద త్ళ్లి పడుతోంది.

విజయగర్వంతో నవ్వుతూ ''అలారా దారికి. లేకపోతే నిన్ను నవ్వించడానికని ఎంతో కష్టపడి నేను చెప్పిన జోక్సన్నీ కుళ్లు జోకులంటావా? పైగా కితకితలు పెట్టుకుంటేగాని నవ్వురాదని కితాబు ఒకటా! తెలిసిందా నా తడాఖా'' అన్నాడు సిద్ధార్థ వెనక్కి తగ్గుతూ.

''గొప్పేలే'' నవ్వుతున్నప్పుడు పొట్ట మీద నుండి ప్రక్కకు తొలగిన కొంగుని సరిచేసుకుంది వినయ మురిపెంగా చూస్తూ.

ఆమె ఎంతగా కవర్ చేసుకుందామనుకున్నా పాల మీగడ రంగులో ఉన్న పలుచని పొట్ట మీద పడనే పడిందతడి దృష్టి.

అతడి చూపు ఎక్కడ పారాడుతోందో గ్రహించిన వినయ ఆ భాగాన్ని మరింత ఎక్కువగా కప్పేసుకుంది. అతడి కళ్లు కాంక్షతో ఎర్రబారాయి.

ఆమె మీద సర్వాధికారాలు ఉన్న వాడిలా చటుక్కున ముందుకు వంగి, చీర కొంగు ప్రక్కకు తప్పించి, ఆమె నడుం ఒంపులో సుతారంగా ముద్దుపెట్టాడు సిద్ధార్థ.


ఆమె కూడా ప్రతిఘటించలేదు. తాదాత్మ్యంలో ఒళ్లంతా పులకరింతలు రేగగా మెలికలు తిరిగింది.

''విన్నీ..ప్లీజ్..ఒక్కసారి..'' బ్రతిమలాడుతున్న సిద్ధార్థ స్వరం నిండా కోరిక.

''నథింగ్ డూయింగ్..ఆ పప్పులేం ఉడకవు..రాత్రి, పగలు తేడా లేకుండా పోతోంది నీకు. రోజంతా ఇలా బెడ్‌రూమ్‌లోనే గడిపేస్తే ఆంటీ ఏమనుకుంటుందీ''

అతడిని దూరంగా తోసేసింది వినయ.

''అమ్మేమీ అనుకోదు. అయినా ఆవిడకి మాత్రం తెలీదా..న్యూలీ మ్యారీడ్ యంగ్ కపుల్ ఏకాంతాన్ని భగ్నం చేయకూడదని'' మంచం దిగ



కె.కె.భాగ్యశ్రీ

బోతున్న వినయ చేతిని పట్టి లాగాడు సిద్ధార్థ.

బలవంతంగా అతడిని విడిపించుకొని, మంచం దిగి గది బయటకు వెళ్తూ, గుమ్మం దగ్గర ఏదో గుర్తొచ్చినట్లుగా ఆగి ''ఇప్పుడు మళ్లీ అంటున్నాను ఏం చేస్తావో చేస్కో..నువ్వేసేవన్నీ డర్టీ జోక్స్..వ్వెవ్వెవ్వె..'' అంటూ వెక్కిరించి బయటకు తుర్రుమంది వినయ.

''నిన్నూ...'' ఆమె వెనకాలే తనూ పరుగెత్తాడు సిద్ధార్థ.

వంటింట్లో ఏవో పనులు చక్కబెట్టుకుంటున్న శ్రీవిద్య వెనక్కు చేరి భయం భయంగా కళ్లార్పుతూ ''ఆంటీ..చూడు..ఈ సిద్ధు నన్నెలా ఏడిపిస్తున్నాడో'' అంది వినయ ఏమీ ఎరుగనట్లు అమాయకంగా ముఖం పెట్టి.

''నిన్ను నవ్వించాలని నేను ప్రయత్నిస్తూంటే..ఏడిపిస్తున్నానని కంప్లయింట్ చేస్తావా..యూ డెవిల్..'' తల్లి వెనక నక్కిన వినయని అంది పుచ్చుకోవాలని చూశాడు సిద్ధార్థ.

వాళ్ల అల్లరికి నవ్వుకుంటూ ''ఏమిటిరా మీ గోల..నాన్నా సిద్ధూ..ఎందుకురా దాన్నలా ఉడికిస్తావు'' కోడల్ని వెనకేసుకొచ్చింది.

ఏదో విడ్డూరం చూస్తున్నట్లుగా కళ్లు పెద్దవి చేస్తూ ''నేను..నేను తనని ఉడికించానా..అసలు సీన్ నీకు తెలీదమ్మా..వినయ అమాయకురాలు అనుకుంటున్నావు..బహుత్ ఖతర్నాక్..'' అన్నాడు సిద్ధార్థ తల్లి తన మీద మోపిన అభియోగానికి వివరణ ఇస్తూ.

వారిద్దరిదీ ప్రణయ కలహమని అర్థమైంది శ్రీవిద్యకి.

''పాపం వినయనేమీ అనకురా..తను చాలా నెమ్మది. నీ అల్లరి కనబడుతూనే ఉంది'' కోడల్ని సమర్థించింది శ్రీవిద్య.

తల్లి వెనక సేఫ్‌గా నిలబడి కొంటె చేష్టలతో తనని వెక్కిరిస్తున్న వినయని చూసి చిన్నపిల్లాడు అలిగినట్లుగా ఫేస్ పెట్టాడు సిద్ధార్థ.

''లాభం లేదమ్మా..నువ్వేం చెప్పినా వినిపించుకొనేట్లు లేవు. ఈవిడగారు నీ మీద మత్తుమందు జల్లింది'' అంటూ నిరాశగా పెదవి విరచి 'ఇప్పుడు స్థానబలం నీది..కాస్సేపాగి దొరక్కపోవు. అప్పుడు నీ సంగతి చెప్తాను' అన్న సందేశం వచ్చేలా..వినయకి మాత్రమే అర్థమయ్యే రీతిలో సైగ చేసి తన గదిలోకి వెళ్లిపోయాడు సిద్ధార్థ.

అతడి ఉక్రోషానికి మనసులోనే మురుస్తూ అత్తగారికి పనుల్లో సహాయపడసాగింది వినయ కొత్తకోడలివి నీకప్పుడే పనులెందుకని శ్రీవిద్య వారిస్తున్నా వినకుండా.

★ ★ ★

శ్రీనివాస్, శ్రీవిద్యల ముద్దుల తనయుడు సిద్ధార్థ. ఒకానొక పెద్ద ఐ.టి. కంపెనీలో ఉద్యోగం. సిద్ధార్థకి జాబ్ రాగానే కుప్పలు-తెప్పలుగా సంబంధాలు వచ్చిపడసాగాయి.

అందులో చాలామంది అమ్మాయిలు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగానూ..కాల్ సెంటర్లలో పెద్ద ఉద్యోగాల్లోనూ ఉన్నవాళ్లే. అయితే ఆ సంబంధాలన్నింటినీ అతడు త్రోసి పుచ్చాడు.

''అదేంటిరా..ఈరోజుల్లో అందరూ ఉద్యోగాలు చేసే అమ్మాయిల్ని భార్యలుగా కోరుకుంటుంటే నువ్వేంటి..'' కొడుకు వైఖరిపట్ల ఆశ్చర్యం వెలిబుచ్చాడు శ్రీనివాస్.

తండ్రి ప్రశ్నకు జామకాయ కొరుక్కు తింటున్న సిద్ధార్థ ''మన పృధ్విగాడి సంసారం చూస్తూ కూడా మీరు నన్ను అలాంటి సంబంధం చేసుకొమ్మని బలవంతం చేయడం విడ్డూరంగా ఉంది'' అన్నాడు నవ్వుతూ.


పృధ్వి శ్రీనివాస్ అన్నయ్య కొడుకు..సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

''ఏరా..వాడికేమైంది? మహర్జాతకుడు. భార్య కూడా సేమ్ ప్రొఫెషన్‌లో ఉంది. చక్కగా బోలెడు సంపాదన'' విస్మయంగా చూశాడు శ్రీనివాస్.

''సంసార సుఖం మాత్రం లేదు. ఆయనగారు

## అందాలద్వయం

మొన్నమొన్నటి వరకూ శిల్పాషెట్టి, షమితాషెట్టిలు తెరమీద అందాల్ని ఆరబోసి అందర్నీ హడలెత్తిస్తే ఇప్పుడు మరో సోదరీమణుల బృందం ఆ పాత్రల్లో ఇమిడిపోనున్నారు. రియాసేన్, రైమాసేన్‌లిద్దరూ ఇప్పుడు అంజన్‌దాస్ దర్శకత్వంలో నిర్మితమవుతున్న ఓ బెంగాలీ చిత్రంలో నటిస్తున్నారు. 'మేమిద్దరం నటించే ఈ చిత్రం వెరైటీగా ఉంటుంది. ఒకరితో ఒకరం పోటీపడి నటించనున్నాం' అంటోంది రియాసేన్. ఈ ఇద్దరిలో ఎవరికి నటన పరంగా ఎక్కువమార్కులు వస్తాయో చూడాలి మరి!



అమెరికాలో ప్రాజెక్ట్‌వర్క్ ముగించుకొని ఇండియా చేరేసరికి.. ఈవిడగారు వర్క్ నిమిత్తం తైవాన్ చెక్కేస్తుంది. తీరా ఆవిడ అక్కడనుండి రిటర్న్ అయ్యేసరికి మనవాడు మళ్లీ అమెరికా ప్రయాణం. పట్టుమని నెలరోజులు పాటైనా కలిసి కాపురం చేశారా వాళ్లు. అందుకే చెప్తున్నాను 'కెరీర్' వెనుక పరుగులు తీసే అమ్మాయి నాకక్కరలేదు'' నిక్కచ్చిగా తన అభిప్రాయం తేటతెల్లం చేశాడు సిద్ధార్థ.

కొడుకు ముక్కుసూటితనానికి ముక్కున వేలేసుకున్నాడు శ్రీనివాస్. ఈ కాలపు పిల్లలు దేనికీ వెరవడం లేదు. తామేమనుకుంటున్నారో.. తమకేం కావాలని కోరుకుంటున్నారో నిర్భీతిగా వెల్లడి చేస్తున్నారు.

ఇద్దరు బిడ్డల తండ్రైనా సరే.. తండ్రి ఎదుట పడి మాట్లాడాలంటే గుండెలు దడదడలాడేవి తనకి.

ఇదీ ఒకందుకు మంచిదే... కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా ఒకరి మనసు ఇంకొకరికి తెరిచిన పుస్తకాల్లా బోధపడతాయి.

''ఒరేయ్ సిద్ధూ జాగ్రత్త.. ఇప్పటి అమ్మాయిలు అన్నింటా సమానత్వం అంటూ గొంతు చించుకుంటున్నారు. నీ మాటలు వింటే సంకుచితుడివంటూ రాళ్లు పుచ్చుకు రాగలరు'' నవ్వాడు శ్రీనివాస్.

''అందరి సంగతీ నాకనవసరం నాన్నా. నా అభిప్రాయం చెప్పాను. ఎవరిష్టం వారిది...ఎవడి బాధ వాడే భరించాలి కానీ...వేరొకరు పంచుకోలేరుగా'' చలించకుండా చెప్పాడు సిద్ధార్థ.

''మీరూరుకోండి..వాడు చెప్పేది నిజమే. ఆమధ్య పిల్లలు పుట్టడం లేదని పృధ్వి, వాళ్లావిడ డాక్టర్ని కన్సల్ట్ చేస్తే ఆవిడేం చెప్పిందో తెలుసా!'' కొడుకుని సపోర్ట్ చేస్తూ అంది శ్రీవిద్య.

''ఏం చెప్పిందేమిటి?'' కుతూహలంగా అడిగాడు శ్రీనివాస్.

''ముందు..ఒక ఆరు నెలలపాటు ఇద్దరూ ఒకేచోట ఉండి సంసారం చేయండి. అప్పటికీ పుట్టకోతే నన్ను కన్సల్ట్ చేయండి...అందట'' నవ్వింది శ్రీవిద్య.

తండ్రి, కొడుకు కూడా పెద్దగా నవ్వారామె మాటలకి.

''వినయమీద నీ అభిప్రాయం ఏమిటి?'' అడిగాడు శ్రీనివాస్ కొడుకుని.

''సదభిప్రాయమే...షి ఈజ్ ఎ నైస్ గాళ్'' బదులిచ్చాడు సిద్ధార్థ.

వినయ శ్రీనివాస్ స్నేహితుడి కూతురు. చక్కటి రూపసి...బి.ఎస్సీ వరకు చదువుకుంది. బుద్ధిమంతురాలు.

సిద్ధార్థ వినయపట్ల సుముఖతను వ్యక్తపరచగానే శ్రీనివాస్ ప్రొసీడయ్యి, పెళ్లి మాటలు సాగించేశాడు.

ఇద్దరికీ పెళ్లయి నేటికి ఇరవై రోజులు.

కొత్త కాపురం... కొత్తకుండలో నీటిలా.. లేత కొబ్బరికోరులా.. తీయతీయగా సాగిపోతోంది వారి సంసారం. గిల్లికజ్జాలు, చిలిపి కయ్యాలు వలపు వియ్యాలతో రాగాల సరాగాలతో.. శృంగార సాగర మధనాలతో.. సుఖజీవన సారమై శోభిల్లుతోంది.

★ ★ ★

''ఏమిటోయ్ భార్యామణీ.. నీ ముద్దుల కొడుకింకా ఆఫీస్ ముఖం చూడ్డం లేదు. ఇంకా పెళ్లి బడలిక తీరలేదా ఏంటి?'' అప్పుడే ఆఫీస్ నుండి వచ్చిన శ్రీనివాస్ అడిగాడు శ్రీవిద్యని.

కాఫీ కలిపి తెచ్చి భర్తకు అందిస్తూ చెప్పింది శ్రీవిద్య ''పాపం! వీళ్ల ఎమ్.డి. దయార్ద్రహృదయుడల్లే ఉన్నాడు. కొత్తజంటకి ఇంకా తనివి తీరుండదని గ్రహించి మరో రెండ్రోజులు లీవ్ పొడిగించాడు.''

ముసి ముసి నవ్వులు రువ్వుతున్న శ్రీవిద్య ముద్దుమోముని చూసి పులకితుడైనాడు శ్రీనివాస్.

నలభైల్లోకి అడుగుపెట్టినా శ్రీవిద్య అందంగానే ఉంది. ప్రౌఢతనాన్ని నింపుకున్న స్త్రీత్వం అణువణువునా తొణికిసలాడుతోంది.

''వాడి మాటకేమోగాని..నాకు మాత్రం లీవ్ పెట్టేసి నీతోపాటు హాయిగా గడపాలని ఉంది విద్యా'' శ్రీనివాస్ గొంతులో తమకం గమనించిన శ్రీవిద్య అందంగా సిగ్గుపడింది.

''చాల్లెండి.. చిన్నపిల్లాడిలా తయారౌతున్నారు రోజురోజుకీ.. మీరేం బాలాకుమారుడు కారు. ఆల్‌రెడీ కవలల్ని కనేసి మిమ్మల్ని తాతను చేసేసింది మీ అమ్మాయి'' అంది చిరునవ్వుతో.

ఆ నవ్వు శ్రీనివాస్ మనసుని అమాంతం కొల్లగొట్టింది.

''పాపం! నాకు మనవలు పుట్టారని మన్మథుడికి తెలీదుకదా.. అందుకే నన్నావహించడం మాత్రం మానలేదు''

భార్య సమక్షంలో కొత్తపెళ్లికొడుకే అయ్యాడు శ్రీనివాస్.

## తగ్గిన 'ఛార్మింగ్'

**సీనియర్ నటుడు మోహన్‌బాబుతో చాన్నాళ్ల తర్వాత 'పొలిటికల్ రౌడీ'గా జనం ముందుకి వచ్చి సక్సెస్ సాధించాలని తపన పడ్డాడు. అయితే జనం నుంచి ఆదరణ పొందలేకపోయాడు. అందాలతార ఛార్మి అందచందాలతో అద్భుతం ఏదైనా జరగకపోతుందా అన్న ధీమా కూడా వర్కవుట్ కాలేదు. పాత సబ్జెక్ట్‌నే అటు తిప్పి, ఇటు తిప్పి మార్చి, ఏమార్చితే జనం ఆదరిస్తారన్న నటీనటుల ఆలోచన తప్పని రుజువైంది.**



''మీకీమధ్య కుర్రతనం మరీ పెరిగిపోతోంది. కొంపదీసి నాకు తెలీకుండా వయాగ్రా లాంటివేమన్నా వాడుతున్నారా ఏంటి?'' తనని అల్లుకుంటున్న భర్త చేతుల్ని సున్నితంగా విడిపించుకోచూసింది శ్రీవిద్య.

ఆమెని మరింత దగ్గరగా అదుముకుంటూ ''ఉక్కులాంటి ఈ బాడీకి వయాగ్రాలూ, వాజీకరణాలూ అవసరమంటావా! అయినా...నా కుర్రతనం గురించి నీకు కాకపోతే ఇంకెవరికి తెలుస్తుంది'' అన్నాడు శ్రీనివాస్ చిలిపిగా కన్ను గీటుతూ.

''చాల్లెండి. మరీ రౌడీ అయిపోతున్నారు. అవతల కొత్త జంటని పెట్టుకుని మీ కోతి వేషాలేంటి?'' భర్తని ఒక్కతోపు తోసింది శ్రీవిద్య.

''సర్సర్లే.. రాత్రివరకు బుద్ధిగానే ఉంటాను. నీతో కాస్త మాట్లాడాలి. కొంచెం ఇలా కూర్చో'' తన సరసన చోటు

చూపించాడు శ్రీనివాస్.

ఎటువంటి చిలిపి పనులు, కొంటె చేష్టలు చేయనన్న హామీని అతడి దగ్గర్నుండి స్వీకరించి, స్థిమితంగా కూర్చొని అతడు చెప్పబోయే దాని గురించి, చెవులు రిక్కించి ఆతృతగా ఎదురుచూడసాగింది శ్రీవిద్య.

భార్య ఒడిలో తలపెట్టుకొని, ఆమె ఎదపై ఉన్న సూత్రాల గొలుసుతో ఆడుకుంటూ-

''చాలా రోజులై తీరని కోరికొకటి నన్ను వేధిస్తోంది శ్రీలూ'' గోముగా చెప్పాడు శ్రీనివాస్.

ప్రణయోద్వేగం హద్దులు దాటినప్పుడు అతడు భార్యను 'శ్రీలూ' అంటూ సంబోధిస్తాడు. .

నుదుటిమీదికి చిందరవందరగా పడుతున్న అతడి క్రాపుని సవరిస్తూ ''ఏమిటో అది'' అంది శ్రీవిద్య ప్రేమగా.

''మరి..మరి నన్ను..ఒరేయ్ శ్రీనూ..అని పిలవ్వా!''

అంతే...ఒళ్లో పడుకున్న అతడిని దూరంగా నెట్టేసింది.

ఆమె పెద్ద పెద్ద కళ్లనిండా అంతులేని విస్మయం.

బిత్తరపోయాడు శ్రీనివాస్. తనేం కోరకూడని కోరిక కోరలేదుగా!

శృంగార తీరాలలో విహరిస్తూ...సుఖాల అంచులు తాకుతూ..మనశ్శరీరాలు ఎనలేని పారవశ్యానికి లోనైన మధురక్షణాల్లో..ప్రేయసి ప్రియుడిని 'రా' అని సంబోధించవచ్చునని ఎక్కడో చదివాడు.

కోడలు వినయ..తన కొడుకుని ''సిద్ధూ..ఒరేయ్..'' అంటూ పిలవడం విన్నాక ఇన్నాళ్లుగా మనసుమూలల్లో గూడుకట్టుకొని కూర్చున్న తుంటరి కోరిక నేడు ఫెటిల్మని...ఒక ప్రవాహంలా ముందుకు దూకింది.

''నేనేమంత అడగరానిది అడిగానా ఏంటి? అంతలా రియాక్టయ్యావు''

చిన్నబుచ్చుకొని నయాపైసంత ముఖం చేసుకొని అడిగిన భర్త పసిబాలుడల్లే తోచాడు శ్రీవిద్య కంటికి.

''ఈ వయసులో..నేను మిమ్మల్ని అలా పిలవగలనా'' సున్నితంగా అంది.

''ఏం పిలిస్తే తప్పేంటి? అలా పిలవమని నేనే కదా అడుగుతున్నది. వినయ చూడు మన వాడిని ఎంత రొమాంటిగ్గా పిలుస్తుందో'' భార్యని ఒప్పించే ప్రయత్నం చేశాడు.

''వాళ్లు చిన్న పిల్లలు. చిన్నప్పటినుండీ పరిచయస్తులు..పైగా ఈ కాలపు పిల్లలు మొగుడిని ఓ ఫ్రెండ్‌లా ట్రీట్ చేస్తున్నారు కాబట్టి అది సహజం'' సర్దిచెప్పింది శ్రీవిద్య.

''పోనీ..నేను నీ స్నేహితుడినే అనుకో. ప్లీజ్ ప్లీజ్ నన్ను 'శ్రీనూ' అని పిలవ్వా..ముద్దుగా నువ్వలా అంటూంటే వినాలని ఉంది నాకు'' గారాలు పోయాడు శ్రీనివాస్.

ఇదేం వింత కోరిక..ఎన్నడూ లేనిది ఈ మంకు పట్టేంటి? ఈ వయసులో మొగుడ్ని పట్టుకొని, 'రారా పోరా' అని పిలవగలదా!

తమ పెళ్ళైన కొత్తలో సంగతి జ్ఞప్తికొచ్చింది శ్రీవిద్యకి అప్రయత్నంగా.

శ్రీనివాస్ బంధువర్గంలో అతడికి వరసైన మరదళ్లెవరూ లేరు.

అతడికేమో ఎల్లాగైనా 'బావా' అని ఎవరితోనైనా పిలిపించుకోవాలని మహాతపన.

ఆ సరదా భార్య ద్వారానే తీర్చుకోదలచి, పెళ్ళైన కొత్తలో భార్యతో తనని బావా అని పిలవమని కోరాడు.

మొదట సంశయించిన తరువాత సరేనంది శ్రీవిద్య.

పడుచు పెళ్లాం..కులుకులొలుకుతూ రామచిలుకలా తనని 'బావా' అని పిలవడం విని మురిసిపోయేవాడు శ్రీనివాస్.

అయితే...ఆ వైభోగం ఎంతకాలమో కొనసాగలేదు.

''మీకు, మాకు ఏవిధమైన చుట్టరికం ఉందని నువ్వు వాడిని 'బావా' అని పిలుస్తున్నావు. అటేడు తరాలు, ఇటేడు తరాలు చింత ఉట్టి వేసి వెతికినా మనమధ్య ఏ విధమైన సంబంధ, బాంధవ్యాలూ లేవు. మరోసారి వాడిని 'బావా' అని పిలిస్తే నేనూరుకోను'' - 'బావా' అన్న పిలుపు శ్రీనివాస్ తల్లి చెవుల్లో పడినప్పుడు కోడల్ని పిలిచి ఇచ్చిన వార్నింగ్ ఇది.

అత్తగారి దెబ్బకు హడలిపోయిన శ్రీవిద్య మరి 'బావా' అని పిలిచే సాహసం చేయలేదు. తల్లి నోటి సంగతి తెలిసిన శ్రీనివాస్ మరి భార్యని అలాంటి కోరిక ఎప్పుడూ కోరలేదు.

ఇప్పుడు కోడలు కొడుకుని ఏకవచన ప్రయోగం చేసి పిలుస్తూంటే, నిద్రాణమై ఉన్న ఎన్నో చిలిపి వాంఛలు ఒళ్లు విరుచుకు నిద్రలేచాయి అతడిలో.

ఆరోజు మొదలు...ఏమాత్రం సందు దొరికినా సరే 'శ్రీనూ' అని పిలవమని మారాం చేస్తూనే ఉన్నాడు శ్రీనివాస్.

ఇంత వయస్సొచ్చాక భర్తని 'అరేయ్..ఒరేయ్' అని పిలవాలంటే ఇబ్బందిగా ఉంది శ్రీవిద్యకి.

ఒకవేళ..ఏకాంతంలో అతడి ముచ్చట తీరుద్దామని ప్రయత్నించినా వాళ్ల బెడ్‌రూమ్‌లో గోడకు తగిలించి ఉన్న ఫోటోలోంచి అత్తగారు గుడ్లురిమి చూస్తూ ''నీకన్నా అయిదారేళ్లు పెద్దవాడిని పట్టుకొని ఆ ఏకవచన ప్రయోగం ఏమిటి? వాడికి ఆయుక్షీణం కాదూ!'' అంటూ హెచ్చరిస్తున్న అనుభూతి కలిగేది.

భార్య తన కోరిక మన్నించలేదని ముఖం గంటుపెట్టుకొని, ముక్తసరిగా గడపసాగాడు శ్రీనివాస్.

డీలాపడిన అతడి వదనాన్ని చూసి మనసులోనే నలిగిపోసాగింది శ్రీవిద్య.

★ ★ ★

''శభాష్‌రా మనవడా..ఇంకా పెళ్లయ్యి ఏడాది కూడా కాలేదు. మీ నాన్నను తాతని చేసేస్తున్నావు'' మీసాలు నెరిసి, తల ముగ్గుబుట్టైనా రసికత ఎంతమాత్రం తగ్గని ఓ పెద్దాయన అభినందించాడు సిద్ధార్థను.

ఆరోజు వినయకి సీమంతం. ఇల్లంతా బంధుమిత్రులతో సందడిగా ఉంది.

## ఆనందం

**నటి రవీనాటాండన్‌కి హాయిగా బయటికి వెళ్ళి ఎంజాయ్ చేయాలని ఉందిట. ఎప్పుడూ రొటీన్ వర్క్‌తో బోర్ కొడుతోందని భావించిన రవీనాటాండన్ ఫ్యామిలీతో కలిసి ఈసారి గోవాకి చెక్కేస్తానంటోంది. భర్త అనిల్ తడానీ బర్త్‌డే సందర్భంగా కూతురు రషాతో కలిసి ఆమె గోవా టూర్‌కి ప్లాన్ చేసింది.**



ఇంటికొచ్చిన అతిథులు ఛలోక్తులతో ముంచెత్తసాగారు సిద్ధార్థను.

వాటిని ఎదుర్కొనే శక్తిలేక..సిగ్గుపడి గదిలో దూరి తలుపేసుకున్నాడు. పేరంటం హడావుడి అంతా సద్దుమణిగాక లోపలికి వచ్చింది వినయ.

ఆకుపచ్చని పట్టుచీర..చేతులనిండా సీమంతం గాజులు...తలలో పూలు..మెడకి గంధం..నాజూకు అందాల వినయ..బొండు మల్లె చెండులా తయారైంది.

ఏడో నెల రావడంతో కొద్దిగా పెరిగిన పొట్ట..భారమైన నడక...వరద గోదావరిలా నిండైన ఆకృతి..మాతృత్వం వినయ సహజ సౌందర్యానికి మెరుగులు దిద్దింది.

''ఇంత చిన్న పొట్టలో ఒక ప్రాణి ఊపిరి పోసుకోవడం..రూపుదిద్దుకొని బాహ్య ప్రపంచంలోకి రావడం...ఎంత అద్భుతం! నిజంగా సృష్టి చాలా చిత్రమైనది'' ఏదో తన్మయత్వంతో కళ్లు అరమోడ్పులవగా..వినయ పొట్టమీద సున్నితంగా చుంబించాడు సిద్ధార్థ.

రోజూ ఎరిగిన వినయే అయినా..ఈరోజు మరి కాస్త కొత్తగా ఇంకా అందంగా కనిపిస్తోంది అతడి కంటికి.

''రాత్రి, పగలు తేడా లేకుండా..శృంగార మంత్రాలు జపించి, ఇప్పుడు ప్రాణి, సృష్టి అంటూ వేదాంతం వల్లిస్తున్నాడు. ముఖం చూడు'' సిగ్గు సిగ్గుగా అరచేతుల్లో ముఖాన్ని దాచుకుంది వినయ.

ఎర్రబారిన ఆమె ముఖారవిందాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకొని, కళ్లార్పకుండా ఆమెనే చూస్తూ ''నిజంగా మీ ఆడవాళ్లు ధన్యులోయ్..మగాడికి దక్కని వరాన్ని మీరు పొందారు'' అన్నాడు మృదువుగా.

''పొగిడింది చాల్లే. అయినా ఆ వరాన్ని మాకందించేది మీ మగ్గాళ్లేగా'' అంటూ అతడి గుండెల మీద వాలిపోయింది వినయ.

★ ★ ★

''అమ్మా.. అబ్బా.. '' అంటూ సనసన్నని మూలుగులు వినిపిస్తున్నాయి లేబర్ రూంలోంచి.

కారిడార్‌లో కూర్చున్న సిద్ధార్థ అసహనంగా అస్థిమితంగా కదిలాడు.

వినయ తల్లి ఆమెను పురుటికి పంపమని ఎంత బ్రతిమిలాడినా పంపించలేదతడు.

''నేను తనని వదిలి ఉండలేను ఆంటీ. డెలివరీ టైమ్‌కి మీరే ఇక్కడికి రండి'' నిర్మొహమాటంగా చెప్పేశాడు.

''అమ్మా..నువ్వేం కంగారుపడకు. ఆంటీ నన్ను కూతురిలా చూసుకుంటుంది. నువ్వే ఇక్కడికిరా'' అంది వినయ భర్తనే బలపరుస్తూ.

చేసేదేం లేక సీమంతం వేడుక ముగియగానే ఆవిడ వెళ్లిపోయింది. అయితే.. అనుకున్న డేట్ కన్నా ముందుగానే వినయకి నొప్పులు మొదలయ్యాయి. ఆ సమయానికి పెద్ద కొడుకు దగ్గరుంది వినయ తల్లి. ఆవిడని వెంటనే బయలుదేరి రమ్మని.. వినయని హాస్పిటల్‌లో జాయిన్ చేశారు.

నొప్పులతో ఆమె విలవిలలాడుతుంటే బెంగగా చూశాడు సిద్ధార్థ.

అతడికి కళ్లతోనే ధైర్యం చెప్పింది శ్రీవిద్య.

ప్రక్కనే కూర్చున్న తల్లివైపు బేలగా చూస్తూ ''నేను, అక్క పుట్టినప్పుడు నువ్విలాగే బాధపడ్డావా అమ్మా!'' కళ్ళల్లో నీళ్లు నిండగా అడిగాడు సిద్ధార్థ.

హుందాగా, చల్లగా నవ్వింది శ్రీవిద్య.

''సృష్టిలో స్త్రీజాతికి మాత్రమే లభించే అపురూపమైన వరం ఈ మాతృత్వం కన్నా! అంతసేపూ తానను భవించిన నరకయాతనను బిడ్డ పుట్టగానే మరచిపోయి, పులకించిపోతుంది ఆడది'' అంది లాలనగా కొడుకు తల నిమిరి.

''అమ్మా'' అంటూ చప్పున తల్లి ఒడిలో ముఖం దాచుకుంటూ ''మీ ఆడవాళ్లు చాలా గొప్పవాళ్లమ్మా'' గద్గద స్వరంతో అన్నాడు సిద్ధార్థ.

తన కొడుకు స్త్రీత్వంలో మత్తుని ఆస్వాదించడంతోపాటు మాతృత్వంలోని మహత్తుని అర్థం చేసుకునే పూర్ణపురుషుడైనందుకు గర్వించింది శ్రీవిద్య.

కొడుకులోని సున్నితత్వానికి చలించిపోయాడు శ్రీనివాస్.

ఇంతలో లేబర్ రూంలోంచి.. కొంచెం బిగ్గరగా వినయ కేకతోపాటు పసికందు ఏడుపు కూడా ఆ పరిసరాల్లో మారుమోగింది. అందరి ముఖాలు వికసించాయి.

★ ★ ★

''ఒరేయ్ శ్రీనుగా.. నీకీ మధ్య అల్లరి బాగా ఎక్కువైందిరోయ్.. తిన్నగా ఉండడం లేదు. ఒక్కటిచ్చానంటే చూడు''

హాల్లో కూర్చుని పేపర్ చదువుతున్న శ్రీనివాస్, ఎన్నాళ్లుగానో తానెదురు చూసిన పిలుపు భార్య నోటంట వినబడగానే ఉలిక్కిపడి బాల్కనీలోకి దారి తీశాడు.

అక్కడ.. నేలమీద పీట వేసుకుని రెండు కాళ్లు చాపుకుని కూర్చునుంది శ్రీవిద్య. మోకాళ్లపై వరకు ఎగ్గట్టిన చీరకట్టు.. పచ్చని ఆమె కాళ్ల మధ్యన అంతకన్నా పచ్చగా.. దబ్బపండు ఛాయలో మెరిసిపోతున్న నాలుగు నెలల పసివాడు.

ప్రక్కనే చిన్న గిన్నెతో నూనె.. ప్లేట్లో నలుగు పిండి. పెద్ద బకెట్‌తో నీళ్లు.

కుదురుగా ఉండక.. ఆమె కాళ్లల్లోంచి కిందికి దుముకుదామని ఆరాటపడిపోతున్న ఆ పసివెధవ నడుంమీద సున్నితంగా ఒక్క చరుపు చరిచింది శ్రీవిద్య.

వాడు కదిలినప్పుడల్లా ఆమె కాళ్లకున్న వెండి మువ్వల పట్టీలు ఘల్లుమని మ్రోగుతున్నాయి.

కాళ్లకు సిరిమువ్వ గజ్జెలు, మొలకు బంగారు మామిడి పిందెల మొలతాడు, గుండ్రని పిట్టచేతులకి మురుగులు... నున్నని శరీరంతో బోసినవ్వులు రువ్వుతున్న వాడు అచ్చం అలనాటి బాలకృష్ణుడల్లే వున్నాడు.

వాడి ఒంటికి నువ్వుల నూనెతో మసాజ్ చేసి, నలుగుపిండి రాయసాగింది శ్రీవిద్య.

వాడు మళ్లీ బోర్లాపడి క్రిందికి గెంతడానికి ప్రయత్నిస్తుంటే ''రేయ్ శీనుగా... ఏంట్రా నీ దూకుడు'' కసిరింది శ్రీవిద్య ముద్దుగా.

ప్లాస్టిక్ మోడా భార్య దగ్గరగా లాక్కొని కూర్చుంటూ, ఆమె వైపే విభ్రమంగా చూస్తూ ''ఏంటీ ఏదో అంటున్నావు, మళ్లీ అను'' అన్నాడు శ్రీనివాస్.

''నేనేమన్నాను?'' అయోమయంగా చూస్తూ, అంతలోనే ఏదో స్ఫురించినట్లుగా సిగ్గుపడిపోతూ ''నేను పిలిచింది మిమ్మల్ని కాదులెండి. ఇదిగో ఈ జూనియర్ శ్రీనివాస్‌గారిని'' అంది శ్రీవిద్య బింకంగా.

''ఎలా అయితేనేం.. నీ నోటంట ఆ పిలుపు వినాలన్న కోరిక నెరవేరింది. థాంక్స్‌రా తాతా.. మీ నానమ్మచేత నాకిష్టమైనట్లుగా పిలిపించావు. నీకో బంగారు గొలుసు శాంక్షన్'' అన్నాడు శ్రీనివాస్ మనవడిని హుషారుగా ముద్దులాడుతూ.

వాడి ఒంటినున్న నూనె జిడ్డంతా శ్రీనివాస్ చెంపలకి, పెదాలకి అంటుకుంది. ''ఇలా ఇవ్వండి. నీళ్లుపోసి, సాంబ్రాణేసి ఇస్తాను. తీరిగ్గా ముద్దులాడుదురుగాని'' అంటూ నలుగుపిండితో వాడి ఒళ్లు రుద్దసాగింది శ్రీవిద్య.

గోరువెచ్చని నీటిని వాడి ఒంటిమీద పోస్తూ, వాడి అభ్యంగన స్నాన కార్యక్రమంలో భార్యకి యధాశక్తి సహకరించసాగాడు శ్రీనివాస్.

''శ్రీలూ ప్లీజ్... రోజూ నేనే వాడనుకొని, ఇలాగే పిలవ్వా'' భార్య ముఖంలో ముఖం పెట్టి చూస్తూ కంఠంలో చిలిపితన్నాన్ని రంగరించి అడిగాడు శ్రీనివాస్.

శ్రీవిద్య విపరీతంగా సిగ్గుపడిపోతూ ''చాల్లెండి సంబడం'' అంది ముద్దుగా కసిరి.

ఇక్కడి దృశ్యాన్ని గదిలో కూర్చుని గమనిస్తున్న సిద్ధార్థ, వినయలిద్దరూ నవ్వుకున్నారు ఒకరినొకరు చూసుకొని, అసలు సీన్ అర్థం కాకపోయినా.

''నీ కొడుకు నీలాగే పెద్ద రౌడీ'' అంది వినయ సిద్ధార్థ డొక్కలో పొడుస్తూ.

గర్వంగా నవ్వాడు సిద్ధార్థ కాలరెగరేస్తూ.

☆